అయ్యప్ప ఆలయంలో మహాన్నదానం

నర్సంపేట, డిసెంబర్ 4: నర్సంపేట అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములకు మహాన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో కొనసాగింది. పూజోత్సవాల్లో భాగంగా సోమవారం కూడా అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు. అన్నదాతలుగా శింగిరికొండ సమర్థ కృష్ణ నితిన్, లక్ష్మీకళ, శింగిరికొండ రవీందర్, రమాదేవి, ఉమాపతి రైస్ మిల్, పబ్బా సుదర్శన్, పుష్పలీల, శిలం నాగరాజు, స్వరూప, వజ్రమ్మ, నిఖిల్, అఖిల్, వీరస్వామి, శీలం ఎల్లగౌడ్, మంజుల, భానుప్రసాద్, వర్షిత, చిలుక మారి హరికృష్ణ, శ్వేత, సాయిరాం, ఆదిత్య, ముసలమ్మ ఇండస్ట్రీస్ కొత్తగూడ వాస్తవ్యులు అన్నదాతలుగా ఉన్నారు. దొడ్డ వేణు, కొల్లూరి లక్ష్మీనారాయణ, రాజశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్, స్వరాజ్యలక్ష్మి, భూపతి లక్ష్మీనారాయణ, రాజ శేఖర్, శ్రీరాముల కార్తీక్, కాట రఘు, భరత్, రాము, శ్రీధర్ పాల్గొన్నారు.

నర్సంపేటలో భిక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములు

అన్నదానం చేయడం అభినందనీయం

కాశీబుగ్గ, డిసెంబర్ 4: అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అభి నందనీయమని మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు అన్నారు. సోమవారం కాశీ బుగ్గ ఓ సిటీ రోడ్డులో ఉన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిత్యా న్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన స్వాములకు భిక్ష వడ్డిం చారు. దాతల సహకారంతో నవంబర్ 27 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిత్యా న్నదానం కొనసాగించడంపై అభినందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వా హకులు యేలిశాల ఆనంద్‌కుమార్, కూచన ఏకాంబ్రం, అన్నదాన కన్వీనర్ కుసుమ రాజేందర్, అర్చకులు శ్రీకాంతాచారి, నందకుమార్, శ్రీధర్ స్వామి, పాల్కొజు కరుణాకర్, తోపూనూరి వీరన్న, చిట్టిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నం వడ్డిస్తున్న మాజీ మేయర్ ప్రకాశ్‌రావు

కాశీవిశ్వేశ్వరుడికి ఘనంగా అన్నపూజ

గిర్మాజీపేట, డిసెంబర్ 4: కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా సాయంత్రం స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు వారి గుడిలో కాశీవిశ్వేశ్వరుడికి ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ భక్తుల శివనామస్మరణ మధ్య 20 కేజీల అన్నంతో ఘనంగా అన్నపూజ నిర్వహించారు. భక్తుల సమక్షంలో ఆకాశదీపం వెలిగించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఈవో ఎన్ వెంకట్రావు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఫౌండర్, ట్రస్టీ, చైర్మన్ ఆకారపు హరీశ్-స్వాతి దంపతులు, అర్చ కుడు రాపాక జగన్‌మోహన్‌శర్మ, సిబ్బంది వీరన్న, లక్ష్మీ, భక్తులు పాల్గొన్నారు.

అన్నపూజ చేస్తున్న ఆకారపు గుడి ప్రధాన అర్చకుడు లంకా శివకుమార్‌శర్మ

రామలింగేశ్వర ఆలయంలో రుద్రాభిషేకాలు

నెక్కొండ, డిసెంబర్ 4: మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలంయలో కార్తీక సోమవారం సందర్భంగా ఘనంగా రుద్రాభిషేకాలు నిర్వ హించారు. ఆలయ అర్చకుడు బీవీఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు పంచామృ తాలతో అభిషేకాలు చేసి విశేషంగా పూజలు చేశారు. కార్తీక మాసాంతం వరకు నిత్యం సాయంత్రం వేళలో నిర్వహించే ఆకాశదీపం కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ఆలయ పూజారిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

దుర్గా మల్లేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారు

- ఘనంగా ఆలయ వార్షికోత్సవం
- సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కరీమాబాద్, డిసెంబర్ 4: అండర్ రైల్వేగేట్ ప్రాంతం 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలోని నాగదేవతా సహిత కన కదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ప్రధాన పూజారి పాలకుర్తి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగ ణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వ హించారు. ఆలయ పూజారులను కమిటీ సభ్యులు, భక్తులు సత్కరించారు.

సామాజిక సమస్యల పరిష్కారానికి పాటుపడాలి

నెక్కొండ, డిసెంబర్ 4: సామాజిక సమ స్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఎఫ్ ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ మండల కో ఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మానవ, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాలు, ఆటో అడ్డాల్లో నిర్వహించారు. కరపత్రాలు, పోస్టర్లతో ప్రచారం చేశారు. ఆడపిల్లలు, మహిళల అక్రమ రవాణాకు గురయ్యే అవకాశం ఉంటే పోలీస్ -100కు, చైల్డ్‌హెల్ప్‌లైన్-1098 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. అపరిచిత వ్యక్తులపై ఏమాత్రం అనుమానం కలిగినా స్పందించి ఫోన్‌లు చేయాలని ఆటోడ్రైవర్లను కోరారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. నవతా ఆటోయూనియన్ అధ్యక్షుడు మోడెం సురేశ్, అంగ న్‌వాడీ టీచర్ రాపాక మంజుల పాల్గొన్నారు.

నెక్కొండలో అంగన్‌వాడీ కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభాకర్

ఐఎంఏ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 4: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధి కారి డాక్టర్ భైరం బాలాజీ, అసిస్టెంట్ రిట ర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ బందెల మోహన్‌రావు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్స్ ఉపసంహరణ తర్వాత పూర్తి కమిటీ ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ మహ్మద్ అన్వర్‌మియా, డాక్టర్ నాగార్జునరెడ్డి (ఎలెక్ట్), ఉపాధ్యక్షులుగా డాక్టర్ అజిత్ మహ్మద్ (రూ రల్), డాక్టర్ కొలిపాక వెంకటస్వామి (అ ర్బన్), డాక్టర్ బుర్రి సంధ్యారాణి (మహిళ), ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బింగి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా డాక్టర్ వి.నరేశ్‌కుమార్(రూరల్), డాక్టర్ టి.రామకృష్ణ (అర్బన్), డాక్టర్ అడబోయిన అనిత (మహిళ), కోశాధి కారిగా డాక్టర్ దిడ్డి శ్రవణ్‌కుమార్, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ బేతి కవిత, డాక్టర్ పి.రమాదేవి, డాక్టర్ శ్రీనివాస్‌వర్మ ఎన్నికైనట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటీ పదవీ కాలం 2023-24 సంవత్సరాల వరకు ఉంటుందని చెప్పారు. నూతన కమిటీ కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ ఐఎంఏ అభివృ ద్ధికి, సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామన్నారు.

ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హనుమకొండ సిటీ, డిసెంబర్ 4 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్టోబర్‌లో నిర్వహించిన ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు డీఈవో అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను www.telanganaopen school.org అనే వెబ్‌సైట్‌లో చూసుకోచ్చని సూచించారు. ఈ నెల 7 నుంచి 16 వరకు రీవెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు మీ సేవ ద్వారా ఫీజు చెల్లించి దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ 8008403631 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

శివనగర్ రామాలయంలో సామూహిక అనాఘష్టమి వ్రతంలో పాల్గొన్న భక్తులు

రామాలయంలో సామూహిక అనఘాష్టమి వ్రతం

ఖిలావరంగల్, డిసెంబర్ 4: శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కార్తీక దామోదర మాస సోమవారం సందర్భంగా సామూహిక అనాఘాష్టమి వ్రతం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు పూజా ద్రవ్యాలను ఆలయ నిర్వాహకులు ఉచి తంగా అందజేశారు. శ్రీలలితా సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు.

మైనార్టీ గురుకులం టీచర్‌కు ఘన సన్మానం

నర్సంపేట రూరల్, డిసెంబర్ 4: నర్సంపేట పట్టణం ద్వారకపేటలోని ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ గణిత ఉపాధ్యాయురాలు పోరండ్ల స్వాతిని సోమవారం ఆర్ఎల్‌సీ శ్రీపాలతోపాటు పలువురు ఉపాధ్యాయులు స్థానిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆర్ఎల్‌సీ శ్రీపాల మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టి ట్యూషన్ 204 స్కూళ్ల నుంచి గణిత ఒలింపియాడ్ ప్రిపరేషన్‌లో మెంబర్‌గా స్వాతి ఉన్నా రని, ఒలింపియాడ్ ప్రిపరేషన్ కోసం ప్రత్యేక మెటీరియల్‌ను ఆమె రూపొందించి, విద్యా ర్థుల భవిష్యత్ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయురాలు స్వాతిని సన్మానిస్తున్న ఆర్ఎల్‌సీ శ్రీపాల, ఉపాధ్యాయులు

కాశీవిశ్వేశ్వరస్వామికి తేనె, నెయ్యి అభిషేకాలు

కాశీబుగ్గ, డిసెంబర్ 4: నగరంలోని కాశీబుగ్గ ప్రాంతం కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాస సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు చేశారు. అలాగే తొమ్మిది కిలోల తేనె, తొమ్మిది కిలోల నెయ్యితో గర్భాలయ శివుడికి, సహస్రలింగానికి అభిషేకాలు చేశారు. మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, జిల్లా వెంకన్న, ఉప్పుల రవికుమార్, మౌటం శ్రీనివాస్, పోశాలు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తేనె, నెయ్యితో అభిషేకాలు చేస్తున్న భక్తులు